# DR.BRR GOVERNMENT DEGREE COLLEGE, JADCHARLA

## MAHABUBNAGAR DIST,

## TELANGANA

# Student Study Project
# ON
# Shaivam in Telangana

| SL.No | Name of the student | Class | H.T.No |
|---|---|---|---|
| 1 | JINKALI SRIKANTH | BA HPP T/M III Year | 19033006156517 |
| 2 | KOTTAKURVA SARITHA | BA HPP T/M III Year | 19033006156523 |
| 3 | LAXMI | BA HPP T/M III Year | 19033006156524 |
| 4 | MACHARAM MALLESH | BA HPP T/M III Year | 19033006156525 |
| 5 | MASHAGALLA RAMADEVI | BA HPP T/M III Year | 19033006156527 |

Supervisor

C. Beeraiah
Asst. Prof. of History

# DR.BRR GOVERNMENT DEGREE COLLEGE JADCHARLA.

**MAHABUBNAGAR DIST,**

**TELANGANA**

## CERTIFICATE

This is to certify that the present work titled An Analysis on **Shaivam in Telangana** "is the bonafide work Of **Jinkali Srikanth Kottakurva Saritha Laxmi Macharam Mallesh Mashagalla Ramadevi** under supervision C. Beeraiah, Asst. Prof. Department Of History BRR Government Degree College, Jadcherla.No part of this work has been submitted to any other University for the award of any Degree.

Date: 16/05/2022

**C. BEERAIAH**

**DEPARTMENT OF HISTORY**

**Principal**
**Dr. BRR Govt. Degree College**
**Jadcherla**

PRINCIPAL
Dr BRR Govt. College
Jadcherla-509 301

# DECLARATION

We hereby declare that the investigation results incorporated in the project titled A study of were originally carried out by of **Shaivam in Telangana** is the bonafide work Of Jinkali Srikanth, Kottakurva Saritha ,Laxmi Macharam Mallesh, Mashagalla Ramadevi, under the supervision of **C.Beeraiah Asst. Prof. of History** Dr. BRR Government College Jadcharla. No part of this work has been submitted to any other university for the award of Degree.

| SL.No | Name of the student | Class | H.T.No | |
|---|---|---|---|---|
| 1 | JINKALI SRIKANTH | BA HPP T/M III Year | 19033006156517 | Srikanth. |
| 2 | KOTTAKURVA SARITHA | BA HPP T/M III Year | 19033006156523 | saritha |
| 3 | LAXMI | BA HPP T/M III Year | 19033006156524 | Laxmi. |
| 4 | MACHARAM MALLESH | BA HPP T/M III Year | 19033006156525 | Mallesh |
| 5 | MASHAGALLA RAMADEVI | BA HPP T/M III Year | 19033006156527 | Ramadevi |

C .Beeraiah
Asst. Prof. of History

Principal
Dr. BRR Govt. Degree College
Jadcherla

Principal
Dr. BRR Government Degree College
Jadcherla, Dist. Mahabubnagar

# తెలంగాణలోశైవమతం

తెలంగాణలోశైవంతోపాటువైష్ణవ మతంకూడాఅభివృద్ధిచెందింది. కాకతీయులుశైవ మతాన్నేఅనుసరించినప్పటికీవారిరాజచిహ్నాలైన వరాహం, గరుడ.. రెండూవైష్ణవ చిహ్నాలే.పతాపరుద్రుడిభార్యలకుమాదేవికరీంనగర్ లోరామనాథ ఆలయంనిర్మించారు. ప్రజలువైష్ణవానికిసంబంధించిన వ్రతాలనుజరుపుకున్నారు. రామాయణం, మహాభారతంఎక్కువగాప్రచారంలోకివచ్చాయి. భాస్కర రామాయణం, రంగనాథ రామాయణం, కృష్ణచరిత్ర, బాలభారతంలాంటిరచనలుచేశారు. కాలాముఖ శాఖతెలంగాణలోమొదట 'కాలాముఖ' శైవంవ్యాప్తిలోఉంది. వీరుశ్రీశైలాన్నిప్రధాన కేంద్రంగాచేసుకున్నారు. కల్యాణిచాళుక్యరాజైన సోమేశ్వరుడు, కాకతీయులుఈ మతశాఖనుఆదరించారు. ఆ తర్వాత వేములవాడ (కరీంనగర్జిల్లా), అలంపూర్(మహబూబ్ నగర్జిల్లా) ప్రాంతాల్లోకాలాముఖ శైవంవిస్తరించింది. ఇక్కడ వీరిమఠాలున్నాయి. వీరిక్షేత్రాల్లో'సింహపరిషత్', 'శక్తిపరిషత్'లనుఏర్పాటుచేసివిద్యనేర్పించేవారు. వీటినివీరశైవుల అనుభవ మండపాలు, గోళకీమఠస్థుల విద్యామండపాలతోపోల్చవచ్చు. వీరుమఠాలతోపాటుసత్రాలనుకూడానెలకొల్పిచదువులుచెప్పారు. అన్నదానంచేశారు. వీరిపాండిత్యం, తపఃసిద్ధికాకతీయులనుఆకర్షించింది. వీరుకాకతీయ రాజులకుగురువులుగాశైవదీక్షలనుఇచ్చారు. శ్రీశైలంలోనిమల్లికార్జున మఠాధిపతిరామేశ్వర పండితులు.. బేతరాజుదుగ్గరాజు, రెండోప్రోలరాజుకుశివదీక్షఇచ్చారు. కాలాముఖాచార్యులుకూడాఅనేక మందికిశివదీక్షఇచ్చారు. కాకతీయులుమొదట జైన మతాన్నిఅనుసరించారనిప్రతీతి. ఆ తర్వాత కాలాముఖ శైవమతాన్నిఆదరించారు.

ప్రతికాలాముఖ మఠంఒక గొప్పవిద్యాకేంద్రంగావర్ధిల్లింది. ఇందులోతర్కం, వ్యాకరణం, జ్యోతిషం, మీమాంస శాస్త్రాలనుబోధించేవారు. అలంపూర్ లో'బ్రహ్మపురి' అనేఘటిక (వైదిక పాఠశాల) ఉన్నట్లుఅక్కడ వేయించిన శాసనంద్వారాతెలుస్తోంది. ఇదికాలాముఖ శాఖకుచెందిన

ఘటికగానిర్ధారించారు. ఈ శాసనంలో'ఘటిక అధిపతి' అనేఅర్థంతో'గదాశశి' పదాన్ని ఉపయోగించారు. 1119 కాలంనాటిపేరూర్శాసనంలోప్రజలందరూసమావేశమైచదువుకునేవారని, ప్రతిపిల్లవాడికిహెర్జుంక (నాణెం) చొప్పున దానంచేయాలని, ఆ ధనాన్నికుప్పున భట్టోపాధ్యాయునికిచెల్లించాలనితీర్మానించినట్లుపేర్కొన్నారు. ఘటికలో14 రకాల విద్యలునేర్పేవారు. వీటిలోవేద వేదాంగాలు, ధర్మసూత్రాలు, న్యాయ, వైశేషికాలు, పురాణాలుముఖ్యమైనవి. ఈ కాలానికిచెందిన పండితులందరూచతుర్థకులస్థులు(శూద్రులు)గాతెలుస్తోంది. కల్యాణిచాళుక్యరాజైన మూడోసోమేశ్వరుడు, కాకతీరుద్రుడురాజనీతిగ్రంథాలురాశారు. బద్వేల్ప్రాంతానికిచెందిన కాకతీయ సామంతుడుబద్దెన కూడారాజనీతిగ్రంథం, సుమతీశతకంరాశాడు. గోనబుద్ధారెడ్డి, భాస్కరుడు, నన్నెచోడుడుమొదలైన వారందరూచతుర్థకులస్థులేననితెలుస్తోంది. భీమయ పాండ్య'మార్గదేశీ' కవితలురాశాడు. కాలాముఖులుతెలంగాణాప్రాంతంలోఅనేక చోట్ల'బ్రహ్మపురి' పేరుతోఘటికలునడిపినట్లుగాఆధారాలున్నాయి.

కర్ణాటకలో కల్యా ణి చాళుక్యు ల పతనం తర్వా త కాలాముఖ శైవం ప్రాభవం కోల్పోయిం ది. దీని స్థానం లో బసవేశ్వ రుడు వీరశైవాన్ని
అభివృ ద్ధి చేశాడు. తెలం గాణలో కాకతీయులు బలపడిన తర్వా త గణపతి దేవుడి కాలం నుం చి 'గోళకీ మఠం ' ప్రాచుర్యం లోకి వచ్చింది. 13వ శతాబ్దంలోకాలాముఖ మతంక్షీణించింది.

పాశుపత శైవంగణపతిదేవుడికాలంలోపాశుపతంప్రాచుర్యంలోకివచ్చింది. దాహల దేశానికిచెందిన గోళకీమఠ శైవాచార్యులుకాకతీయులకాలంలోపాశుపత శైవం(శైవ మతంలోనిప్రాచీన శాఖ) వ్యాప్తికిపాటుపడ్డారు. ఈ మఠాధిపతి'విశ్వేశ్వర శంభు' మొదట గణపతిదేవుడికిశివదీక్షఇచ్చారు. ఆ తర్వాత రుద్రమదేవి, రెండోప్రతాపరుద్రుడుకూడాఈయన ద్వారాశివదీక్షతీసుకున్నారు.కాకతీయుల ఆదరణతోవిశ్వేశ్వరుడుతెలంగాణ, ఆంధ్రప్రాంతాల్లోగోళకీమఠాలుస్థాపించాడు. అనేక శివాలయాలునిర్మించాడు.వీటికిఅనుబంధంగావిద్యాలయాలు, సత్రాలనుఏర్పాటుచేసిపాశుపత

మతాన్నిప్రచారంచేశాడు. ఏలేశ్వరం(నల్గొండ),వేములవాడ (కరీంనగర్), కాళేశ్వరం(కరీంనగర్), శ్రీశైలం(కర్నూలు), భట్టిప్రోలు(గుంటూరు) తదితర ప్రాంతాల్లోవీటినిఏర్పాటుచేశారు.

ద్రమదేవివేయించిన 'మల్కాపురం' శాసనంలోగోళకీమఠాల చరిత్ర, ఏడుతరాల పీఠాధిపతుల గురించిపేర్కొన్నారు.గోళకీమఠ చరిత్ర: 'మల్కాపురం' శాసనంప్రకారంగోళకీమఠాధిపతులుభగీరథి, నర్మదానదుల మధ్యఉన్నదాహాల దేశానికిచెందినవారు. ఈ వంశానికిచెందిన సద్భావన శంభు'శైవ సిద్ధాంతాన్ని' ప్రతిపాదించిగోళకీమఠాన్నిస్థాపించాడు. ఇతడికికాలాచూరియువరాజు'దేవుడు' మూడులక్షల గ్రామాలున్నఒక రాష్ట్రాన్నిబహూకరించాడు. సద్భావన శంభుగోళకీవంశస్థుడనీ,భిక్షుమఠ సంతతికిచెందినవాడనిశాసనాల ద్వారాతెలుస్తోంది. అందువల్లఈ మఠానికి'గోళకీమఠం'గాపేరువచ్చింది. సోమశంభు, నామ శంభు, ధర్మశంభుఅనేవారుగురువులుగామారారు. ధర్మశంభుకుమారుడేవిశ్వేశ్వరశంభు. ఇతడుగొప్పవేదపండితుడు. ఈ గురువులందరూలక్షగ్రామాలనుభిక్షగాపొందిన గురువుల వారసులుగాప్రసిద్ధిచెందారు. వీరుకాకతీయులతోపాటుఛేది(ఒడిశా), మాళ్వా(మధ్యప్రదేశ్), చోళ (తమిళనాడు) వంశ రాజులకుకూడారాజగురువులుగాఉన్నట్లుఆధారాలున్నాయి.

గణపతిదేవుడికుమార్తెరుద్రమదేవి1261 మార్చి25న విశ్వేశ్వర శంభుకుగుంటూరుజిల్లాలోనిమందడంతోపాటుకృష్ణలంకనుదానంచేసిమల్కాపురంశాసనంవేయిం చారు. అక్కడ విశ్వేశ్వర శంభుశుద్ధశైవ మఠంస్థాపించిశివాలయాన్నినిర్మించాడు. దీనికిఅనుబంధంగావేదశాస్త్రఆగమ విద్యాలయం, సత్రం, ప్రసూతివైద్యశాల (దేశంలోనేతొలిప్రసూతివైద్యకేంద్రం)నుఏర్పాటుచేశాడు. ఇతడుగొప్పప్రజ్ఞాశాలిఅని, పాశుపత శాఖకుచెందినవాడని'త్రిపురాంతక శాసనం'లోపేర్కొన్నారు. ఈ మఠానికిచెందిన శైవాచార్యులుగొప్పపండితులనీ, పవిత్రజీవితంగడిపేవారనీఈ శాసనంద్వారాతెలుస్తోంది.గోళకీమఠ శాఖలు: కాళేశ్వరం, త్రిపురాంతకం, శ్రీశైలం, వేములవాడ, ఏలేశ్వరంమొదలైన ప్రదేశాల్లోగోళకీమఠ శాఖలుఉండేవి. వీటిపోషణకుకాకతీయులు'పొన్న' గ్రామాన్నిదానంచేశారు.

గణపతిదేవుడువిశ్వేశ్వర శంభుకుగురుదక్షిణగా'తాండ్రకోట' గ్రామాన్ని ఇచ్చాడు. కాకతీయుల పతనానంతరంతెలంగాణ తురుష్కుల వశమైంది. దీంతోగోళకీమఠాలుపోషణకర్తలులేక అంతరించిపోయాయి.

ఆరాధ్యశైవంపాశుపతంతోపాటుకాకతీయుల కాలంలోతెలంగాణలోఆరాధ్యశైవంకూడాప్రాచుర్యంలోఉంది. ఈ మతంఅతిప్రాచీన కాలంనుంచేప్రచారంలోఉన్నట్లుఆరాధ్యశైవుల నమ్మకం. ఈ మత స్థాపకులుగాద్వాదశాచార్యులనుపేర్కొంటారు. ద్వాదశాచార్యులు:సిద్ధత్రయం: మరళ, ఏకోరామ, రేవణను'సిద్ధత్రయం' అనిపిలుస్తారు. ఆరాధ్యత్రయం: ఉద్దటారాధ్య, వేమారాధ్య, విశ్వఆరాధ్యఅనేముగ్గుర్ని 'ఆరాధ్యత్రయం'గాపేర్కొంటారు.ఆచార్యత్రయం: నీలకంఠ, హరదత్త, భాస్కరాచార్యను'ఆచార్యత్రయం' అంటారు.పండితత్రయం: శ్రీపతిపండితుడు, మల్లికార్జున పండితుడు, మంచెన పండితుడు'పండిత త్రయం'గాప్రసిద్ధి.పైన పేర్కొన్న12 మంది'ద్వాదశ ఆచార్యులు' అని, ఆరాధ్యశైవాన్ని వీరేఅభివృద్ధిచేశారనిఆరాధ్యశైవుల నమ్మకం.

వీరశైవంవీరశైవాన్ని కన్నడ దేశంలోబసవేశ్వరుడుస్థాపించాడు. గణపతిదేవుడువీరశైవులనుఅదుపులోపెట్టాడు. ప్రతాపరుద్రుడికాలంలోఇదికొద్దిగాప్రాచుర్యంపొందింది. దీనికికారణంప్రతాపరుద్రుడిమంత్రిఇందులూరిఅన్నయ. ఇతడువరంగల్ లోనిపాలకుర్తిగ్రామానికిచెందినవాడిగాతెలుస్తోంది.వీరశైవులుఅవైదికులు. అంటేకర్మకాండలు, వర్ణవ్యవస్థ, ఉపనయనం, బ్రాహ్మణ ఆధిక్యత లాంటివాటినిఅంగీకరించరు. కానీపండితారాధ్యుడుభక్తితోపాటుబ్రాహ్మణాన్ని అంగీకరించాడు. ఇతడు'భక్తిమీద వలపు, బ్రాహ్మణ్యంబుతోపొత్తువదలలేనుబసవలింగా' అనిచెప్పుకున్నాడు. పండితారాధ్యుడుశైవ మతాన్ని వీరశైవానికిభిన్నంగాతీర్చిదిద్దాడు. కాబట్టిదీన్ని 'స్మార్తశైవం'గాపేర్కొంటారు. బసవేశ్వరునివీరశైవ మతాన్ని జంగాలు, సాలె, వీరబలిజ కులస్థులుఆదరించారు.

స్మార్తశైవంరామానుజాచార్యులు, బ్రహ్మనాయుడువల్లతెలంగాణలోవైష్ణవ మతంఅభివృద్ధిచెందిన తర్వాత శైవ, వైష్ణవుల మధ్యసంఘర్షణఏర్పడింది. కానీతిక్కన సోమయాజీహరిహరనాథునిఆరాధననుప్రచారంచేసిమతసామరస్యానికిపాటుపడటంవల్లవీరిమధ్య వైషమ్యాలుతగ్గిఅద్వైత సిద్ధాంతం, స్మార్తవిధానంప్రాచుర్యంలోకివచ్చాయి.కాలక్రమంలోబసవేశ్వరుడివీరశైవం, బ్రహ్మనాయుడివీరవైష్ణం, పండితారాధ్యుడివీరశైవ (స్మార్త) ఉద్యమం.. మూడూపూర్తిగాఅంతరించాయి. ఈ ఉద్యమాల పర్యవసానాన్నిగ్రహించిన గణపతిదేవుడువీరశైవులనుగానీ, వీర వైష్ణవులనుగానీప్రత్యేకంగాఆదరించలేదు. దీంతోతెలంగాణలోమతసామరస్యంనెలకొంది. ప్రజలుఅన్నిమతాలనుఆదరిస్తూ, అన్నిక్షేత్రాలనుదర్శించారు.అలంపురం, కొల్లాపురం, వేములవాడ, కొలనుపాక, హన్మకొండ గొప్పపుణ్యక్షేత్రాలుగావర్ధిల్లాయి. ఈ క్షేత్రాలనులక్షలాదిభక్తులుదర్శించేవారు.జైనమత పతనం..తెలంగాణలోజైనమతంపతనంకావడానికిఅనేక కారణాలున్నాయి. శైవులతోవీరికివైషమ్యాలుపెరిగాయి. 'కాలముఖులు'కాళేశ్వరాన్నికేంద్రంగాచేసుకున్నారు. శైవులుజైనులతోవాదన చేసివారినిఓడించారు. తమ మహిమలతోశైవులుసామాన్యప్రజలనుఆకర్షించారు. వీరశైవ స్థాపకుడైన బసవేశ్వరుడుజైనమతాన్నిబాగాదెబ్బతీశాడు. జైన, శైవ సంఘర్షణల వల్లజైనులుపతనమయ్యారు. ఈ సంఘర్షణ ఎక్కువగాకాకతీయుల కాలంలోనేజరిగింది. దేవదాసయ్యఅనేశైవ నాయకుడుతన మహిమలతోపొట్లచెరువు(పటాన్చెరువు)లో500 జైన కేంద్రాలనునాశనంచేసినట్లుగాకథనంప్రచారంలోఉంది. కాకతీయ రాజైన'గణపతిదేవుడు' అనేక జైనపండితులనుశిక్షించివారిగ్రామాలనుతగులబెట్టినట్లుగద్వాలలోనిపూడూరుశాసనంలోపేర్కొన్నారు.జైన శిల్పకళ: జైనమతంవాస్తుకళాభివృద్ధిలోప్రముఖపాత్రపోషించింది. వాస్తు, శిల్పకళలకుసంబంధించిజైనమతంతెలంగాణప్రజలకుఅమోఘమైన సేవలందించింది.జైనమత ప్రాధాన్యం: ఇటీవల భారత ప్రభుత్వంజైనమతానికిమైనార్టీహోదాకల్పించింది.

ప్రస్తుతందేశంలోమైనార్టీగుర్తింపుపొందిన మతాలుఆరుఉన్నాయి. అవి.. ఇస్లాం, క్రైస్తవం, పార్శీ, సిక్కు, బౌద్ధం, జైనం. జైనమతంరాకతోసామాన్యులందరికీవిద్యావకాశాలులభించాయి. వీరిఆరాధ్యవిద్యాదేవతనేహిందువులుసరస్వతీదేవిగాపూజిస్తున్నారు.

అంటేవిద్యాదేవతనుగుర్తించిందిమొదట జైనులేననిగమనించవచ్చు. ప్రతిసమావేశంలోదీపారాధన లేదాజ్యోతిప్రజ్వలన చేయడంవీరిఆచారం.ఇప్పటికీభారతీయ సమాజంలోఈ విధానంసజీవంగానేఉంది. ప్రస్తుతందీన్నిఅనేక దేశాల్లోచూడవచ్చు. జైనులువిదేశీవ్యాపారాన్నిప్రోత్సహించడంద్వారావైశ్యులనుతమవైపుతిప్పుకున్నారు.

జంతుబలులు,

జీవహింసనునిషేధించారు.శూద్రులకుయజ్ఞయాగాదులునిష్ప్రయోజనంఅనిచెప్పారు.

బ్రాహ్మణులకువ్యతిరేకులయ్యారు.